ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.09-06-2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర ప్రభుత్వం గనులు, భూగర్భ వనరుల పరిశోధన కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
2. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు మధ్యాహ్నం రంగారెడ్డి జిల్లా , మంగళపల్లి గ్రామంలో రైతులతో జరిగే ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు.
3. నీటి పారుదల శాఖ మాజీ మంత్రి హరీష్ రావు ఈ ఉదయం కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్ట్ అవకతవకలపై ఏర్పాటు చేసిన పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరయ్యారు.
4. అమృత్ 2 పథకం కింద దేశ వ్యాప్తంగా పట్టణాల్లో నీళ్లు అందించేందుకు సుమారు 2 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు.

**కిషన్ రెడ్డి**

గనులు భూగర్భ వనరుల పరిశోధనలో జిఎస్ఐ పరిశోధన సంస్థ ఎంతో కృషి చేస్తుందని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన హైదరాబాద్ లో "నెక్స్ట్-జెన్ జియోఫిజిక్స్ 2025 అన్‌లాకింగ్ ఎర్త్ హిడెన్ ట్రెజర్స్ అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం గనులు, భూగర్భ వనరుల పరిశోధన కోసం ప్రాధాన్యతనిస్తూ , ఆయా సంస్థలకు తగిన ప్రోత్సాహం అందిస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

**సౌండ్ బైట్ ... కిషన్ రెడ్డి**

పిటిసి, మేడ్చల్ మల్కాజిగిరి

**SIVARAJ SINGH CHOUHAN**

వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు మధ్యాహ్నం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం , మంగళపల్లి గ్రామంలో రైతులతో జరిగే ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం రాజేంద్రనగర్ లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో మిల్లెట్స్ పై జరిగే అవగాహన కార్యక్రమానికి హాజరుకానున్నారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ పేరుతో దేశవ్యాప్తంగా ఒక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. శాస్త్ర పరిశోధనకు, తృణమూల స్థాయిలో వ్యవసాయ పద్ధతులకు మధ్య ఉన్న వ్యత్యాసాలను తగ్గించే లక్ష్యంతో ఈ ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ఈ ఏడాది మే 29 నుండి జూన్ 12 వరకు జరుగుతోంది.

DESK

**HARISH RAO KALESWARAM COMMISSION**

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్ట్ నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన పీసీ ఘోష్ విచారణ కమీషన్ ముందు నీటి పారుదల శాఖ మాజీ మంత్రి హరీష్ రావు ఈ ఉదయం హజరయ్యారు. అంతకుముందు ఆయన తెలంగాణ భవన్ లో పలువురు నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... న్యాయ వ్యవస్థ , చట్టాల మీద బీఆర్ఎస్ పార్టీకి గౌరవం ఉందని నీటి పారుదల శాఖ మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. అనంతరం అక్కడి నుంచి పలువురు ఎమ్మెల్యేలు , నాయకులతో కలిసి బీఆర్కే భవన్ చేరుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్కే భవన్ వద్ద పోలీసు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇదే కేసులో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ను కమీషన్ గత శుక్రవారం విచారించింది. కాగా.... కాళేశ్వరం కేసులో ఈనెల 11న మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు పీసీఘోష్ కమీషన్ విచారణకు హాజరుకానున్నారు.

DESK

**SPL FEATURE**

NRT:
సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం ధ్యేయంగా గత దశాబ్ద కాలంలో మన దేశంలో గొప్ప పరివర్తన వచ్చింది. కీలక రంగాల్లో గత 11 ఏళ్లుగా ప్రభుత్వం చేసిన కృషిపై ఆకాశవాణి వార్తా విభాగం ప్రత్యేక కథనాల సిరీస్ ను ప్రసారం చేస్తోంది. ఒకప్పుడు దూరంగా , విసిరేసినట్లుండే ఈశాన్య భారతం, ప్రగతి చిహ్నంగా మారటం గురించి.... ఈ కథనం, మీ కోసం.

Voice cast

NRT:
ఈశాన్య ప్రాంతం ఇప్పుడు కేవలం ఒక సరిహద్దు ప్రాంతం కాదు. దేశ అభివృద్ధి ప్రస్థానంలో ఒక చోదక శక్తిగా ఆవిర్భవించింది.

------------Desk

Theme 5 - North East
PKG 1 - Infrastructure, Security & Connectivity 09 06 2025 Morning
Special Feature - 11 Years of Govt (T5P1)

**YOGA DAY KISHAN REDDY**

ఈనెల 20న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే యోగా వేడుకల్లో అందరూ పాల్గోనాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కోరారు. ఐక్యరాజ్య సమితి జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యెగా దినోత్సవంగా ప్రకటించి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా యోగా ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

DESK

BREAK....

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**SHABBIR ALI**

ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని హామీలను సైతం నెరవేరుస్తుందని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్అలీ అన్నారు. ఆయన నిన్న కామారెడ్డి జిల్లా, దోమకొండ మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ ఇంటిని పరిశీలించారు. అనంతరం హరిజనవాడ లోని ఇల్లు లేని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించి, ముగ్గు వేసి ఇంటి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా.....ఇం డ్లు లేని నిరుపేదలకు ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు కట్టించి హామీలను అమలు చేస్తోందన్నారు.

DESK

**MLG YOGA GURUVU VOICE BYTE**

యోగాతో మానసిక,శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుందని ములుగు జిల్లాకు చెందిన యోగా గురువు రాంబాబు తెలిపారు. జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా వ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాంబాబు ఆకాశవాణివ విలేకరితో మాట్లాడుతూ...

--------------VOICE BYTE YOGA GURUVU RAMBABU-------------

పిటిసి, ములుగు

**అమృత్ 2 పథకం - బండి సంజయ్**

అమృత్ 2 పథకం కింద దేశ  వ్యాప్తంగా పట్టణాల్లో నివసించే వారికి నీ ళ్లు  అందించేందుకు 2 లక్షల 99 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్  చెప్పారు.  ఈరోజు ఆయన  కరీంనగర్ జిల్లా చొప్పదండి లో  నల్లాలబావి వద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తో కలిసి 36.3 కోట్ల      రూపాయల వ్యయంతో నిర్మించే 'వాటర్ ఇంప్రూవ్ మెంట్' పథకానికి  శంకుస్థాపన చేశారు.

పిటిసి, కరీంనగర్

**KRMNR BADI BATA VOICE BYTE**

రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి    అభివృద్ధి చేస్తున్న  ప్రభుత్వ పాఠశాలపై  ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ    చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లాలోని చింతకుంట          , శాంతినగర్ లో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన ప్రచార రథంను        నరేందర్ రెడ్డి ఈరోజు ప్రారంభించి మాట్లాడుతూ.....

1) కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి............. బైట్

( చైర్మన్, శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, కరీంనగర్)

పిటిసి, కరీంనగర్

**WEATHER RAINS**

రాగల నాలుగు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈరోజు నుంచి               మూడు రోజుల పాటు ఈదురుగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించింది.        రేపు 20 జిల్లాలలో కురిసే వర్షాలకు సంబంధించి ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. హైదరాబాద్‌లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై, కొన్ని ప్రాంతాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.

DESK

**ASFBD PM JANMAN**

పీఎం జ న్ మన్   కార్యక్రమంలో భాగంగా ఆసిఫాబాద్ లోని ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో 2 కోట్ల 50 లక్షలు రూపాయలతో నిర్మించే భవనానికి ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవా లక్ష్మి, మండల విద్యాధికారి రాథోడ్ సుభాష్ తో కలిసి ఈరోజు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....... పీఎం జన్మన్ లో భాగంగా భవనం నిర్మిస్తున్నట్లు ఆమె చెప్పారు.

పిటిసి, ఆసిఫాబాద్ జిల్లా

**GHMC TAX SYSTEM**

హైదరాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో ఆస్తిపన్ను సేవలను జీహెచ్ ఎంసీ మరింత సులభతరం చేసింది. ఆస్తిపన్ను , స్వీయ అంచనా , ఆస్తిపన్ను సవరణ , మొబైల్ నంబరు మార్పులు, ఇంటి నంబర్ సవరణ , యాజమాని పేరు మార్పిడి మొదలైన సేవలకు ఇక మీ సేవాలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేకుండా ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు అవకాశం కల్పించింది.

DESK

CLOSING ANNOUNCEMENT

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం.... తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.